పనులు.. సాగుతున్నాయి

- రోడ్డు పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం
- దుమ్ముతో ఇబ్బంది పడుతున్న వ్యాపారులు, వాహనదారులు
- దృష్టిసారించని అధికారులు



వాహనాల రాకపోకలతో లేస్తున్న దుమ్ము

సుల్తానాబాద్: రవాణా సౌకర్యం మెరుగుపరిస్తే గ్రామీణ ప్రాంతాలతో పాటు మారుమూల ప్రాంతాల నుంచి మండల కేంద్రం, జిల్లా కేంద్రానికి అనుకూలంగా సౌకర్యంగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రూ.రెండు కోట్లతో రోడ్డుపనులు మంజూరు చేసి ఏడాది క్రితం ఎమ్మెల్యే విజయరమణారావు పనులు ప్రారంభించారు. ఏడాదికిపైగా పనులు సాగుతూనే ఉన్నాయి. రోడ్డుపనులు చేస్తున్న కాంట్రాక్టర్ కనీసం రోజూ నీటితో క్యూరింగ్ చేయకపోవడంతో వాహనాల రాకపోకలతో వ్యాపారులు, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

పనుల్లో నాణ్యత లోపం

సుల్తానాబాద్ మండల కేంద్రంలోని కాల్వశ్రీరాంపూర్ చౌరస్తా నుంచి శాంతినగర్ (గట్టెపల్లి రోడ్డు) వరకు డబుల్‌రోడ్డు నిర్మించాలి. పనుల్లో నాణ్యత లోపంతో పాటు పనులు సక్రమంగా జరగకపోవడంతో ఎమ్మెల్యే దృష్టికి పలువురు వ్యాపారులు తీసుకువెళ్లారు. పనులు వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు, వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా నిత్యం రోడ్డు పనులు జరిగే వరకు వాటర్ క్యూరింగ్ చేయాలని ఆయన ఆదేశించారు.

క్లుప్తంగా

ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభం



పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అడ్మిషన్ల కోసం అధ్యాపకులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రస్తుత విద్యాసంవత్సరానికి అడ్మిషన్లు మొదలయ్యాయని ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్య తెలిపారు. కాలేజీలో బీఏ, బికాం, బీఎస్సీలో కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. కళాశాలలో ఎన్ఈటీ, ఎస్ఈటీ అర్హత సాధించిన పీహెచ్‌డీ పట్టా పొందిన అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నాణ్యమైన బోధన అందిస్తున్నామన్నారు. పోటీపరీక్షలు, పరిశోధనల దిశగా కూడా మార్గదర్శనం చేస్తున్నట్లు వివరించారు. కాలేజీలో ఎన్ఎస్ఎస్ యూనిట్లు, ఎన్‌సీసీ యూనిట్, డిజిటల్ లైబ్రరీ, ఆధునిక కంప్యూటర్ ల్యాబ్, క్రీడామైదానం, ఆధునిక జిమ్, టీఎస్‌కేసీ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయని పేర్కొన్నారు. అడ్మిషన్ల కోసం దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్ 94405 87697, 94411 83584 నంబర్లను సంప్రదించాలన్నారు.

యూనిక్ ఐడీలపై రైతులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఏవో అనూష

ముత్తారం: మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్టే రైతుకు 11అంకెలతో కూడిన యూనిక్ ఐడీ ఇవ్వనున్నట్లు మండల వ్యవసాయాధికారి అనూష తెలిపారు. మండలంలోని మైదంబండ, ఖమ్మంపల్లి క్లస్టర్లలో సోమవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని డిజిటలైజేషన్ కోసం ఈ ప్రాజెక్టును తీసుకొచ్చిందని రైతులకు వివరించారు. ప్రతీ రైతు తమ ఆధార్, రిజిస్టర్ మొబైల్, పట్టా పాస్‌బుక్కులను గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించాలని సూచించారు. యూనిక్ ఐడీ అయితేనే కేంద్ర ప్రభుత్వ పథకాలకు అర్హులు అవుతారని పేర్కొన్నారు. ఏఈవోలు హారిక, శ్రీలేఖ, రైతులు పాల్గొన్నారు.

నిబంధనలకు లోబడి పాఠశాలలు నడపాలి

గోదావరిఖనిటౌన్: ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి నడపాలని రామగుండం ఎంఈవో గడ్డం చంద్రయ్య అన్నారు. రామగుండం మండలంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల సమావేశం సోమవారం గోదావరిఖని గాంధీనగర్‌లోని గాంధీపార్క్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఎంఈవో మాట్లాడుతూ పాఠశాలల్లో పుస్తకాలు విక్రయించొద్దని, మండల విద్యాశాఖ అడిగే వివరాలను సకాలంలో అందజేయాలని ఆదేశించారు. ఆపార్, యూడైస్ అప్డేషన్ పూర్తి చేయాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ రామ్‌కుమార్, వెంకటేశ్, గౌస్, శ్రీలత, సీనియర్ ఉపాధ్యాయులు స్వరూప్‌చంద్ పాల్గొన్నారు.

రాజేశ్వరస్వామి ఆలయంలో పూజలు

జూలపల్లి: మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేయగా, ఆలయ అర్చకులు ఉద్దండ నవీన్ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కె.రాంరెడ్డి, సుమన దంపతులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, శ్రీనివాస్, వెంకటరమణ, శంకరయ్య పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు



సన్మానిస్తున్న ప్రతినిధులు

ఓదెల: మండలంలోని కొలనూర్ గ్రామానికి చెందిన పోస్టల్ ఉద్యోగి, అంబేడ్కర్ సంఘం రాష్ట్ర నాయకుడు మాటూరి రత్నంకు హైదరాబాద్‌లో ఆల్‌ఇండియా ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఉత్తమసేవలకు గుర్తింపు ఇచ్చారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో ఆయనను రాష్ట్రస్థాయి నాయకులు సన్మానించారు.

చలివేంద్రం ఏర్పాటు

సుల్తానాబాద్: సుల్తానాబాద్ బస్టాండ్ సమీపంలో మినరల్ వాటర్‌తో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సుల్తానాబాద్ ఎస్సై శ్రవణ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. నాయకులు బైరగోని ప్రభాకర్‌గౌడ్, మేడి శ్రీధర్‌గౌడ్, పూరెళ్ల సదానందం, స్వామి పాల్గొన్నారు.

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం



విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న సంజీవరెడ్డి

రామగుండం: క్రీడలతోనే క్రీడాకారులకు విశ్వవ్యాప్త గుర్తింపు వస్తుందని, క్రీడాపోటీలు మానసిక ఉల్లాసం, సంపూర్ణ ఆరోగ్యాన్నిస్తాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అన్నారు. రామగుండంలోని జెన్‌కో గ్రౌండ్‌లో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి–పోశం సహకారంతో నిసార్–ఇమ్రాన్ స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ సోమవారం ముగిసింది. ఈ పోటీల్లో మొత్తం 32జట్లు పాల్గొనగా ఫైనల్ పోటీల్లో రఘు, ప్రకాశ్ (జీడీకే) జట్లు తలపడగా ప్రకాశ్ జట్టు విజయం సాధించింది. విజేతలకు బీజేపీ జిల్లా అధ్యక్షుడి చేతుల మీదుగా జ్ఞాపికతో పాటు విజేత జట్టుకు రూ.25వేల నగదు, రన్నర్ టీమ్‌కు రూ.15వేల నగదు అందజేశారు. బీజేపీ ప్రతినిధులు మిట్టపల్లి సతీశ్, ఊరగొండ అపర్ణ, క్యాతం వెంకటరమణ, పిడుగు కృష్ణ, మునుకుల భాస్కర్‌రెడ్డి, కోమళ్ల మహేశ్, మచ్చ విశ్వాస్, తోట కుమారస్వామి, సిలువేరు అంజి, జక్కుల నరహరి, ఐత పవన్, దబ్బెట కమల్, బుసిపాక సంతోష్, సంజీవ్ ఉన్నారు.



రామగిరి: బేగంపేట పాఠశాల పూర్వ విద్యార్థులు



జూలపల్లి: వద్కాపూర్ పాఠశాలలో..

అపూర్వ సమ్మేళనం

రామగిరి: మండలంలోని బేగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001–02లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమ సహ విద్యార్థులు ఎవరైనా అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతుంటే వారికి కలిసికట్టుగా ఆర్థిక సాయం అందిస్తామని, అలాగే పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు జంగ వెంకటరెడ్డి, గోవిందుల స్వామి, రమేశ్, భాస్కర్, రవి, తిరుపతి, మల్లేశ్, లక్ష్మణ్, లింగచారి, సంతు, సతీశ్‌కుమార్, సరిత, రజని, ఉదయ, సంధ్య, రజిత, స్వాతి, సుజాత, రజిత, మహేశ్వరి పాల్గొన్నారు.

జూలపల్లి: మండలంలోని వద్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994లో పదో తరగతి చదివిన మిత్రులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు చదువు నేర్పిన గురువులను సన్మానించారు. మిత్రులు ఓల్లె తిరుపతి, బైరెడ్డి మధుకర్, వడ్లకొండ లింగమూర్తి, శ్యామల, సీహెచ్ విజయ, బైరెడ్డి శ్రీధర్, మహేందర్, కస్నం రమేశ్, గురువులు వెంకట్‌రెడ్డి, లచ్చయ్య, శంకరయ్య, కరివేద రాజిరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి పనిస్థలాల్లో సౌకర్యాల కల్పనపై ఆరా



కూలీలతో మాట్లాడుతున్న మనాలిఠాకూర్

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఆకెనపల్లి గ్రామ శివారులో కొనసాగుతున్న ఉపాధి పనిస్థలాల్లో మహిళా కూలీలను సోమవారం రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలిఠాకూర్ కలిసి మాట్లాడారు. ఉపాధి పనిస్థలాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇంటి దగ్గర తాగునీటి సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధి పనిస్థలాల్లో సౌకర్యాల కల్పనపై ఆరా తీశారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు వర్తిస్తున్న విషయమై అడిగి తెలుసుకున్నారు. సమస్యల గురించి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతిగౌడ్, కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్ గాదె సుధాకర్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

• షార్ట్ సర్క్యూట్‌తో కాలిన ట్రాన్స్‌ఫార్మర్

సుల్తానాబాద్: పట్టణంలోని యాదవనగర్ షార్ట్ సర్క్యూట్‌తో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. స్థానికులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో విద్యుత్‌ను నిలిపివేసి తాత్కాలిక మరమ్మతు చేసినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. కాలనీవాసులకు, రైతులకు ఈ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్ సరఫరా కావాల్సి ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ పక్కన ఇల్లు ఉండగా మంటలు చెలరేగడంతో ఆందోళన చెందారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో కాలనీవాసులు, విద్యుత్ సిబ్బంది ఊపిరి తీసుకున్నారు.

• నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి శివారు రంగంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో లైన్ మరమ్మతు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శ్రీనివాస్ తెలిపారు. సాయిగార్డెన్, ఆర్టీవో ఆఫీసు, విష్ణుపురి, కమాన్ ఏరియా, వైఎస్సార్‌నగర్, పల్లెవాడ, సుభాష్‌నగర్, ఉదయ్‌నగర్‌లో మంగళవారం ఉదయం 7:30గంటల నుంచి 10వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

• వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాల ముగింపు కార్యక్రమం

గోదావరిఖనిటౌన్: స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఏప్రిల్ 30న ప్రారంభమైన 332 ఆరాధన తృతీయ భజన సప్తాహ మహోత్సవాల యజ్ఞం పూర్ణాహుతితో బుధవారంతో ముగియనుందని దేవాలయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మామిడిపల్లి భాస్కర్, ప్రధాన కార్యదర్శి కుజాంపురం ప్రభాకర్, ఉత్సవ కమిటీ కన్వీనర్ మామిడిపల్లి శ్రీధర్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

• హనుమాన్ దీక్షాపరులకు భిక్ష

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని పెరిక గిద్దె హనుమాన్ ఆలయంలో పలు ప్రాంతాలకు చెందిన హనుమాన్ దీక్షాపరులకు బీజేపీ మూడో వార్డు నాయకుడు కందునూరి కుమార్ పటేల్ సోమవారం భిక్ష ఏర్పాటు చేసి వడ్డించారు.

• వివాహిత ఆత్మహత్య

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని జగ్గయ్యపల్లెకు చెందిన ఉప్పుల శారద(23) అనే వివాహిత మహిళ మానసిక పరిస్థితి బాగాలేక ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం రాత్రి అందరూ నిద్రపోయిన సమయంలో రేకుల షెడ్డుకు ఉన్న వాసానికి చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలికి భర్త అజయ్, కుమారుడు హిమాన్స్ ఉన్నారు. తండ్రి మామిడి రామస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని పెద్దపల్లి ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్ పేర్కొన్నారు.

వసంత్ నేత్రాలు సజీవం



వసంత్ (ఫైల్)

రామగిరి: మరణించినా ఆయన నేత్రాలు సజీవంగానే ఉన్నాయి. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని సెంటినరికాలనీకి చెందిన వేముల జయలక్ష్మి–రవిశంకర్ దంపతుల చిన్న కుమారుడు వేముల వసంత్ కుమార్ ఆదివారం సాయంత్రం మృతిచెందాడు. వసంత్ నేత్రాలను దానం చేస్తే మరో ఇద్దరికి చూపు లభిస్తుందని తల్లిదండ్రులకు లయన్స్ క్లబ్ డైరెక్టర్ ఉమ్మడి కమాన్‌పూర్ మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి అవగాహన కల్పించగా నేత్రాదానానికి ముందుకు వచ్చారు. సోమవారం ఎల్వీప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో వసంత్ నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. వసంత్ కుటుంబ సభ్యులకు అభినందన పత్రం అందజేశారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రావణ్‌కుమార్, మెరుగు బీష్మాచారి, కే.ఎస్.వాసు, కవిత, సానా రామకృష్ణారెడ్డి, నూక రమేశ్, లింగమూర్తి, సమ్మయ్య, కొరుకొప్పుల తులసీరాంగౌడ్, మేకల మారుతి, ఊయ్యాల కుమార్‌స్వామి, బుడిగె క్రాంతి పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మంథని: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ 20న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికవర్గం పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేశ్ కోరారు. మంథని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం దేశవ్యాప్త సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు. నాయకులు చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య, మల్లేశ్, దేవేందర్, రాజయ్య రాజేందర్, పోచమ్మ, భాగ్య పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

జ్యోతినగర్: దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని వాణిజ్య, వ్యాపార సంస్థలకు సీఐటీయూ నాయకులు సమ్మె నోటీసులను అందించారు. ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీ, కృష్ణానగర్‌లోని పలు వాణిజ్య సంస్థల యజమానులకు సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, గీట్ల లక్ష్మారెడ్డి, అక్కపాక శంకర్, ముత్తునూరు సంపత్ సోమవారం సమ్మె నోటీసులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా 20న నిర్వహించే సమ్మెలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పోస్టర్ ఆవిష్కరణ

రామగుండం: కేంద్ర ప్రభుత్వ కార్మిక, వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చినట్లు సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం.రామాచారి తెలిపారు. ఐవోసీఎల్, హెచ్‌పీసీఎల్ ఇంధన డిపో ప్రాంగణంలో సోమవారం సమ్మె పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం డిపో మేనేజర్లకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ ప్రతినిధులు, ఇంధన డిపో కార్మికులు పాల్గొన్నారు.

నేత్ర, అవయవదానానికి అంగీకారం



అభినందన పత్రం అందజేస్తున్న ప్రతినిధులు

కోల్‌సిటీ: గోదావరిఖని మార్కండేయకాలనీకి చెందిన ఐటీఐ ఇన్‌స్ట్రక్టర్ బొమ్మక సత్యానంద్, రజిత దంపతులు తమ మరణాంతరం నేత్ర, అవయదానం చేస్తామని అంగీకారం తెలిపారు. సత్యానంద్ భార్య రజిత పుట్టినరోజు సందర్భంగా దంపతులిద్దరూ తమ మరణానంతరం నేత్రాలు, అవయవాలను దానం చేస్తామని అంగీకారం తెలిపారు. ఈ సందర్భంగా వారి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దంపతులను సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు అభినందించారు. ఫౌండేషన్ ద్వారా దంపతులకు అభినందన పత్రం అందజేశారు. ప్రతినిధులు తాబడోయిన రాములు, బోళ్ల చంద్రశేఖర్, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ లక్ష్మణరావు పాల్గొన్నారు.

వేసవి శిబిరాలు విద్యార్థులకు మేలు

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్, పారుపల్లి పాఠశాలల్లో నిర్వహిస్తున్న వేసవి శిబిరాలు విద్యార్థులకు ఉపయోగ పడుతున్నాయని ఇన్‌చార్జి ఎంఈవో హరిప్రసాద్ అన్నారు. అడవిశ్రీరాంపూర్‌లో 15 మంది, పారుపల్లిలో 28మంది విద్యార్థులు హాజరైనట్లు ఆయన తెలిపారు.

ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడికి సన్మానం



సన్మానిస్తున్న ఐఎన్టీయూసీ నాయకులు

జ్యోతినగర్: ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డిని సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు భూమల్ల చందర్, నూతనంగా నియామకమైన జిల్లా కమిటీ సభ్యులు కలిశారు. అనంతరం ఆయనను సన్మానించారు. జిల్లాలో ఐఎన్టీయూసీని మరింత బలోపేతం చేయడంతో పాటు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో యూనియన్ అగ్రభాగాన నిలవాలని దిశానిర్దేశం ఆయన చేశారు. ప్రధాన కార్యదర్శి విజయమోహన్, ఉపాధ్యక్షుడు మేకల సతీశ్, కార్యదర్శులు గోషిక రవి, బొద్దున శ్రీనివాస్ పాల్గొన్నారు.

సింగరేణి వార్తలు

ఉద్యోగ అవకాశాలే లక్ష్యంగా మెగా జాబ్‌మేళా



సమావేశం నిర్వహిస్తున్న జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: పారిశ్రామిక ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలే లక్ష్యంగా త్వరలో మెగా జాబ్‌మేళా త్వరలో నిర్వహించనున్నట్లు ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ తెలిపారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మెగా జాబ్ మేళాపై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు 80 నుంచి 100 కంపెనీలు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళా కొనసాగుతోందన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన నిరుద్యోగ యువతను ఎంపిక చేసి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు త్వరలో ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వివరించారు. జాబ్‌మేళాకు అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువత జీవీటీసీలో స్వయంగా దరఖాస్తులు అందజేయాలని జీఎం సూచించారు. వివరాలకు 94911 44252 నంబర్‌ను సంప్రదించాలన్నారు. సమావేశంలో ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, ఆంజనేయులు, ఆంజనేయప్రసాద్, వరప్రసాద్, లక్ష్మీరాజం, ధనలక్ష్మీబాయి, రాజేశ్‌కుమార్, అశోక్ రావు, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

దుర్గానగర్‌లో లాఫింగ్ క్లబ్ 'నవ్వుల దినోత్సవం'



నవ్వులు కురిపిస్తున్న స్మైల్ ప్లీజ్ క్లబ్ హాస్యప్రియులు

కోల్‌సిటీ/గోదావరిఖనిటౌన్: 'నవ్వితే హ్యాపీ.. నవ్వకపోతే బీపీ.. నవ్వును ప్రేమించు.. కోపాన్ని ద్వేషించు, నవ్వుతో కడుపు నిండు, కోపంతో ఏసిడిటీ నిండు' అంటూ గోదావరిఖనిలో నవ్వు గొప్పతనాన్ని రకరకాలుగా నవ్వులతో వర్ణించారు స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ హాస్యప్రియులు. ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని దుర్గానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి 'హాస్యవల్లరి' కార్యక్రమం నిర్వహించారు. మొబైల్ ఫోన్లకు పూర్తిగా బానిసగామారి ఎదురెదురుగా ఉన్నా ఒకరినొకరు మాట్లాడుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయని పలువురు వాపోయారు. స్మైల్ ప్లీజ్ అధ్యక్ష, కార్యదర్శులు మేజిక్ రాజా, చంద్రపాల్, సభ్యులు కాసిపాక రాజమౌళి, తాళ్లపల్లి నారాయణ, మేజిక్ హరి ప్రదర్శించిన కామెడీ స్కిట్స్, సీహెచ్ ఉపేందర్ జోక్స్ సభికులను కడుపుబ్బా నవ్వించాయి. లాఫింగ్ క్లబ్ సభ్యులు, గోదావరిఖని ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ల శ్యాంసుందర్, సీనియర్ పాత్రికేయులు దయానంద్ గాంధీ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్, పొన్నం విజయ్‌కుమార్‌గౌడ్, మొగరం గట్టయ్య, దుర్గానగర్ లేబొట్ కాలనీ గౌరవాధ్యక్షుడు పీఎస్ అమరేందర్, అధ్యక్ష, కార్యదర్శులు తూముల రాజేశ్వర్‌రావు, జక్కుల నారాయణ, కోశాధికారి పోకల ఆంజనేయులు పాల్గొన్నారు.

హైకోర్టు జడ్జి ప్రియదర్శిని మృతికి సంతాపం



గోదావరిఖనిటౌన్: మౌనం పాటిస్తున్న జడ్జిలు, న్యాయవాదులు

గోదావరిఖనిటౌన్: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా సేవలందిస్తున్న జస్టిస్ ఎంజీ ప్రియదర్శిని ఆదివారం హఠాన్మరణం చెందడంతో గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అసోసియేషన్ హాల్‌లో సంతాప సభ నిర్వహించారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నివాళి అర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొటం సతీశ్ ఆధ్వర్యంలో జరిగిన సంతాప సభలో గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి టి.శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్, జూనియర్ సివిల్ జడ్జిలు నల్లాల వెంకట సచిన్‌రెడ్డి, వెంకటేశ్ దుర్వ, స్వారిక, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు దేశెట్టి అంజయ్య, జాయింట్ సెక్రటరీ ముచ్చకుర్తి కుమార్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి ప్రదీప్‌కుమార్, నాయకులు ఉమర్, గాదె శ్రీలత పాల్గొన్నారు.

మంథని: హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రియదర్శిని మృతిపై మంథని కోర్టులో రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం కోర్టు కార్యకలాపాలు నిలిపివేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సెషన్స్ జడ్జిగా పనిచేసిన ఆమె జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. జూనియర్ సివిల్ జడ్జి నాగులారపు కీర్తి సింహా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేవీఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షుడు రఘోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సహేందర్‌రెడ్డి, న్యాయవాదులు, కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా పునరుద్ధరణ

సాక్షి స్పందన



తాగునీటి ట్యాంకును పరిశీలిస్తున్న అధికారులు

ముత్తారం: మండల కేంద్రమైన ఒడ్డెర కాలనీ, కాసర్లగడ్డలో తాగునీటికి ఇబ్బంది పడుతున్నారని 'సాక్షి'లో 5న 'తాగునీటి కోసం తిప్పలు' శీర్షికన ప్రచురితమైన కథనానికి సోమవారం సంబంధిత అధికారులు స్పందించారు. మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ శ్రీయ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కీర్తన, పంచాయతీ కార్యదర్శి నరేశ్ తాగునీరు సరఫరా కాకపోవడానికి గల కారణాలు తెలుసుకొని మరమ్మతు చేశారు. మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ కె.పూర్ణచందర్ 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి స్పందించి తాగునీటి సరఫరా చేసే ఎయిర్‌వాల్వ్ స్టైమ్‌లు మరమ్మతు చేసి తాగునీటిని పునరుద్ధరణ చేశామని ఆయన తెలిపారు.

గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత



పుస్తకాలు అందజేస్తున్న జీనియస్ పబ్లికేషన్స్ నిర్వాహకులు

గోదావరిఖనిటౌన్: గోదావరిఖనిశాఖ గ్రంథాలయానికి జీనియస్ పబ్లికేషన్స్ చిక్కడపల్లి హైదరాబాద్ ఆధ్వర్యంలో గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షలకు సంబంధించిన రూ.50వేల విలువ గల పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పబ్లికేషన్ ఫౌండర్ రఘు దేపాక మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ఈ పుస్తకాలు అందించానని, వీలైతే మరిన్ని పుస్తకాలు అందిస్తామని తెలిపారు. సుఖేశ్‌గౌడ్, నదీమ్, విష్ణు, ధన్‌సింగ్ రాథోడ్, ఈర్ల రమేశ్, గడ్డం మధు తదితరులు ఉన్నారు.

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఎలిగేడు: మండలంలోని ముప్పిరితోట శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వేంకటేశ్వరస్వామి తిరుకళ్యాణోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం ప్రాబోధకి, సేవాకాలం, తీర్థ ప్రసాద వినియోగం, సాయంత్రం సేవాకాలం, ఆరగింపు, శాత్తుమురై, తీర్థప్రసాద వినియోగం, నామ్మర్‌వారు తిరునక్షత్రం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భాగవత చరణరేణువు రామిడి వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కొండల్‌రెడ్డి, నిరంజన్‌రెడి సుదర్శన్ రెడ్డి, ఆలయ అర్చకులు కొండపాక రామాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా సీతానవమి వేడుకలు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని శ్రీకోదండ రామాలయంలో సోమవారం సీతానవమి వేడుకలను వీహెచ్‌పీ మాతృశక్తి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అర్చకులు జంబోజు శ్రీనివాసాచారి, రాము, జిల్లా ప్రముఖ్ ఠాకూర్ తారాబాయి, నగర ప్రముఖ్ మూల కవిత, శ్రీవాణిరెడ్డి, రవి ఉన్నారు.